# [illegible]లిశిలలు

చిక్కబడుతున్న చీకట్లో, మెల్లగా పడవ నీటిలోకి జారుకుంది. గాలి హాయిగా ఉంది. పడవ నీటిని చీల్చుకుంటూ సాగుతున్నది. పడవ అంచుని రాచుకుంటూ నీరు గలగలమని పారుతున్నది.

అనంతమైన కృష్ణానదిలో ఒక చిన్న పడవ! ఆ పడవలో నేను!

నేను ఆపడవ పైభాగంలో పడుకుని నిద్రపట్టక చాలాసార్లు నాజీవితాన్ని గురించి ఆలోచించుకున్నాను.

నాజీవితమంతా తిరగటంతోనే సరిపోయింది. మనశ్శాంతి కోసరం ఈవూరుకాదని ఆవూరు, ఆవూరుకాదని ఈవూరు—ఇలా తిరిగినవూర్లే తిరిగాను. నాలో లేనిశాంతి ఈమహా ప్రపంచంలో ఉంటుందని అల్పజీవినై అన్వేషించాను. కాని ప్రయోజనం లేకపోయింది.

కాని ఇప్పుడైనా ఒకచోట స్థిమితపడి శాంతి కోసరం అన్వేషణ ప్రారంభిస్తే బాగుంటుందని తోచింది. అనే చేశాను. బెజవాడలో స్కూల్లో మాస్టరుగా చేరాను.

అప్పుడప్పుడు నాకు కనిపించేది. జీవితంలో నేను శించిందేమిటి? అనుభవిస్తున్నదేమిటి? ఇలా ఒంటరిగా తోడు నీడలేక జీవనయాత్ర సాగించవలసిందేనా? నాహృదయంలో అలుముకుంటున్న చీకటిని ఎవరూ పోగొట్టలేరా?

చీకటి ఇరులనడుమ వెలిగిన నాజీవితదీపం ఆరిపోయింది. భగవంతుడు రమ్మంటే వెళ్ళిపోదామనుకున్నాను. కాని భగవంతుడు నన్ను పిలువలేదు.. ఎందుకో నామీద ఆయనకి కసి?

నాలో ఏదో లోపం వుంది. నాజీవితంలో ఏదో లోటు వుంది. నాజీవితపరిధిలోకి ఎందరు వచ్చారు ఎందరు పోయారు? వాళ్ళందరినీ తలుస్తూ విచారిస్తూ కూర్చోటమేనా నాభవిష్యత్తు?

దు:ఖాలజల్లులో తడిసిన సుఖాల విహంగాల రెక్కలు! హృదయంలేని అంధకారం రెచ్చిపోయింది. నాచుట్టూ తిరుగుతూ నన్నుచూసి భయంకరంగా రణదుందుభిని మ్రోగిస్తున్నది.


నేనేం చేయగలను?

నాజీవితపుష్పం వాడిపోతున్నది. ఈసంగతి నాకు తెలుసు. స్త్రీ అనురాగ పుప్పొడి చల్లితేనే ఆ పుష్పం వికసిస్తుంది. ఆస్త్రీ ఎక్కడవుందో నాకు తెలీదు. తెలిస్తే, ఏచీకట్లలోనైనా, అగమ్యమైన అరణ్యాలగుండానైనాసరే ఆస్త్రీవున్న చోటుకి నాహృదయాన్ని తీసుకు వెడతాను.

నేను సర్దుకుని నీలాలనింగిలో మెరుస్తున్న తారకహారసంకృతుల్ని చూస్తూ పడుకున్నాను. ఆకాశాన్ని కారుమబ్బులు పడుతున్నయి.

నిరాశతో నిశి నిట్టూర్పులు విడుస్తున్నది. ఆపడవ పైభాగంలో పడుకున్నది నేను మరో ఇద్దరూ. పడవలోపలి భాగంలో సరంగులు ఏవో పాటలు పాడుకుంటున్నారు.





“అరుణ”

చల్లగా గాలి వీస్తున్నది. ప్రశాంతంగా ఉండవలసిన మనస్సు ఆందోళన పడుతున్నది. దుఃఖాబ్ధి పొంగుతూ హృదయశిలలను ముంచుతున్నది.

నాపక్క పడుకున్నవారు ఒక స్త్రీ, ఒక పురుషుడు. కాని వాళ్లెవరో, ఎక్కడనుంచి వస్తున్నారో నాకు తెలియదు. నల్లని చీకటియవనిక మామధ్య నిలబడి వారికి నన్నూ, నాకు వారిని అజ్ఞాతంగానే వుంచింది. నేను సిగరెట్ వెలిగించాను. తండ్రి చెయ్యెత్తగానే భయంతో దూరం పోయిన పిల్లవాడు, చెయ్యిదించగానే మళ్ళీ తండ్రి ఒడిలో చేరినట్లు, అగ్గిపుల్ల వెలిగించగానే పారిపోయిన చీకట్లు అగ్గిపుల్ల ఆరిపోగానే మీదపడినయి!

"బాబూ అగ్గిపెట్టె ఇవ్వండి."

నేను జేబులోంచి తీసి ఇచ్చాను.

ఇదే మొదటిసారిగా మాటలు కలవటం!

వాడు సిగిరెట్ వెలిగించుకుని అగ్గిపెట్టె ఇచ్చేసి వెళ్ళిపోయాడు.

నాకు మగతగా నిద్రపట్టింది. తెల్లవారు జామున మళ్ళీ మెలకువ వచ్చింది.

ఆమె లేచి కూర్చుంది. ఆమె ముఖం అంత స్పష్టంగా కాకపోయినా, కనిపిస్తూనే వుంది. ఆమె నావంక చూసింది. ఆమె చూసిన చూపు అగ్గిపుల్లయ్యై వచ్చి హృదయాన్ని గీచుకుని, భగ్గున మండిపోయింది. తదేకంగా ఆమెను చూస్తూ కూర్చున్నాను.

ఆమె పలకరించింది.

"బా — బూ?"

స్వప్నజగత్తు నుంచి ఈరెండు అక్షరాలు వచ్చి లోకంలోకి గెంటివేసినయి.

"ఏడకెళ్తున్నారు!"

"బె జ వా డ"

ఆమె తనలోతాను దాన్ని గుణించుకుంటూ వూరుకుంది.

"నువ్వెక్కడికెళ్తున్నావు?"

"మాది ఓదేశమా? ఓవూరా? వూరువూరు తిరుగుతుంటాము. నాలుగు డబ్బులు సంపాదించగానే ఈవూర్నో, మరో వూరెడతాం."

"ఏమాత్రం వుంటుంది మీసంపాదన?' అన్నాను.

"ఎంతోనాబాబు? ఓరెండుమూడు రూపాయలుంటుంది."

పడవ రేవు దగ్గర ఆగింది. ఇది నాకామెతో మొదటిసారి అయిన పరిచయం.

ఆమె అవటానికి వీధిలోతిరిగే నాట్యగత్తే గాని నాకు ఆమె కనుల్లో మధువు కనిపించింది.

నేనామెవంక చూశాను మరోసారి. నీటిని చేతుల్తో చిమ్ముతూ నవ్వుతూ దరిదాపుల్లో కనిపించే కొండల్నిచూస్తూ కూర్చుంది ఆమె.

ఎంత ఆనందకరమైన ప్రకృతి ఆమెది! పడవ రేవుదగ్గర ఆగగానే ఉత్సాహంతో నవ్వుతూ, ఎగురుతూ పిల్లవాయువులా పరుగెత్తిపోయింది!

కాని నాహృదయంలో మాత్రం నిలిచిపోయింది.

2

నిరాశగా నిట్టూరుస్తున్నది నిశి. గ్రుడ్డి వెన్నెల కాస్తున్నది. ఈమహాప్రపంచంలో తృణప్రాయుడైన వ్యక్తిని నేను. నేనేమైతే ఎవరికి కావాలి?

పడుకోలేకపోయాను. రూమ్‌కి తాళం వేసి బయలుదేరాను.

నాకు తెలీకుండానే ఆలోచిస్తూ వూరి బయటకు చేరుకున్నాను.

ఆవూరికి దక్షిణంగా పాడుబడిన దేవాలయం ఉంది. దాన్ని దేవాలయం అనటానికి బదులు చిన్నకోట అంటే బాగుంటుంది. పసంది కోట లాగే ఉంటుంది. దాన్ని కొన్నివందల ఏళ్ళక్రిందట ఎవరో రాజులు కట్టించారు. ఆకోవెలను గురించి ఆవూర్లోవాళ్ళు చాలాకథలు చెబుతూ వుంటారు.

ఆదేవాలయాన్ని జమీందారెవరో కట్టించాడుట. కాని తరువాత ఏకారణంవల్లనో అందులోని దేవుణ్ణి తీసివేసి క్షుద్రదేవతా విగ్రహస్థాపన జరిగిందట!

గ్రుడ్డివెన్నెలలో అస్పష్టంగా కనిపించింది దేవాలయం!

దారి అంతా అగమ్యగోచరంగా ఉంది. అరణ్యాలలోమల్లే జిల్లేడు, రేగుచెట్లు పెరిగినయి.

ఆగుడి పూర్తిగా పాడుబడిపోయింది. నరసంచారం ఏమాత్రం అక్కడ ఉన్నట్లులేదు. ఆలయం లావాటి రాళ్ళు అడ్డదిడ్డంగా పడి ఉన్నయి.

నాకు భయంవేసింది దాన్ని సమీపిస్తుంటే. వైధవ్యం లభించిన స్త్రీ ఆక్రందనలా కీచురాళ్ళు అరుస్తున్నయి. ఆ అరుపు నాగుండెల్లో మారుమ్రోగుతున్నది. నాగుండె దడదడ కొట్టుకున్నది.

విరబోసుకున్న స్త్రీజుట్టులా స్థంభాలు చెదిరిపడి ఉన్నయి.

మర్రిచెట్లు పెద్దదయ్యాల్లా నిలబడి ఉన్నయి. రివ్వునగాలి వీస్తున్నది.

నాజీవిత కుడ్యాలలాగే ఆలయం గోడలు అటూ ఇటూ వణుకుతూ వూగుతున్నాయి.

నన్నా నిముషంలో ఎవరు చూసినా దయ్యమనే భ్రాంతితో పరుగెత్తి వెళ్ళిపోతారు.

నాకేమీ క్షుద్రదేవతల విగ్రహాలు కనిపించలేదు. ఇది కేవలం భ్రాంతి. ప్రజలు ఆఛాయలకి రావటం మానుకున్నారు. గడియారం 'టిక్ టిక్' మంటూ అరుస్తున్నది.

జీవితానికి ఎదురు తిరగాలి. అలలకి సంకెళ్ళు వేయలేను. అడుగడుగునా అవాంతరాలతో జీవిత సోపానాలను అధిరోహించలేను.

ఏదో నల్లనిమబ్బు అడ్డంకువచ్చి కప్పివేసింది. ఆవెన్నెల కూడా లేకుండా పోయింది.

ఈనిశ్శబ్దంలో నాహృదయ స్పందనలోపాటు సన్నగా అస్పష్టంగా నిట్టూర్పులు వినిపిస్తున్నాయి.

ఏదోపాట. తరంగాలు అలలు అలలుగా మెల్లమెల్లగా వచ్చి నాచెవులను తాకినయి. సన్నగా ఉంది గొంతు.

"ఓ ప్రభువ
ఈజగతిలో నాదేమున్నది
ఈజగమంతా నీమయమే.
మారుచున్న మానవుడు
మారని నిను పూజిస్తూ
అమరతలో మరణించునా?
ఇది నిజమా? కలా?

భ్రాంతి, భయం, ఈరెండు నాహృదయంలో కొట్టుకున్నాయి. చిట్టచివరకు భ్రాంతి గెలిచింది.

ఎక్కడనుంచి వచ్చిందో ఆపాట? ఎవరు పాడారో?

భ్రాంతిని యదార్థంగా మార్చాలనే ఉద్దేశ్యంతో శిథిలాలయం చుట్టూ తిరిగి వచ్చాను.

దాదాపు శిథిలావస్థలోనున్న ద్వారం. మెల్లగా దాన్ని సమీపించాను. గుండె భయంగా కొట్టుకుంటున్నది. ద్వారం మరింత సమీపించి తలుపు నెట్టాను. కిర్రుమని చప్పుడు చేస్తూ తలుపు తెరుచుకుంది.

లాంతరు వెలుగులో స్త్రీమూర్తి అస్పష్టంగా కనిపించింది.

"ఎవరు?" అంది ఆమె.

ఆమె స్వరం ఎక్కడో విన్నట్టుగా ఉంది.

నేను మాట్లాడలేకపోయాను. శిలవలె నిల్చున్నాను.

"ఎవరు?" అంది మరోసారి.

నానుంచి ఏవిధమైన జవాబు రాకపోయేసరికి ఆమెలేచి లాంతరు తీసుకుని నా సమీపానికి వచ్చింది.

"నేను—" అన్నాను. లాంతరు వెలుగులు మాయిద్దరి ముఖాలమీద సుఖదుఃఖాల్ని పులుముతున్నాయి.

మరోసారి చూశాను ఆ అందమైన ముఖాన్ని. ఆమె నావంక ఎగాదిగా చూసి "రండి బాబుగారు" అంది.

నేను ఆమెను అనుసరించాను.

ఆమె చింకి చాపవేసి "కూర్చోండి" అంది.

నేను మెదలకుండా కూర్చున్నాను. ఆమె దీపాన్ని చిన్నరాయిమీద పెట్టి నాకు దూరంగా కూర్చుంది.

"ఇంతరాత్రివేళ ఇలా వచ్చారేమిటి బాబు?" అంది ఆమె.

"ఏంలేదు ఊరుబయటకు వచ్చాను. పాట వినిపించి నన్నిక్కడకు లాక్కొచ్చింది" అన్నాను.

ఆమె సిగ్గుపడుతూ తలవంచుకుంది. [illegible] గాలికి దీపమారిపోయింది.

నేను సిగిరెట్ వెలిగించటానికి అగ్గిపుల్ల

గీశాను. ఆ అగ్గిపుల్ల సహాయంతోనే రాణి దీపం వెలిగిద్దామనుకుంది. కాని లాభం లేకపోయింది.

"ఇవ్వాళెంత సంపాదన?" ఆమె దీపం వెలిగించి "రెండు రూపాయలు" అంది. ఆమె వంక చూశాను. ఆమె రెండుచేతులు ముఖాని కడ్డంపెట్టుకుంది. గాజుల మధ్యలోంచి ఆమె ముఖం స్పష్టంగా కనిపించింది.

నేను ఇంతసేపట్నుంచి అక్కడే పడుకున్న వ్యక్తిని చూడలేదు. పొడుగాటి రాతిస్తంభం పైన పడుకున్నాడు అతను. శిథిలమై విరిగి పోయిన ఒక క్షుద్రదేవత విగ్రహం కాబోలు ఆతని దగ్గరలో ఉంది.

"వీడెవరు?" రాణి మాట్లాడలేదు.

"నీభర్తా?"

"కాదు బాబు."

"ఎవరు?" రాణి ఈమూడక్షరాలు విని పించనట్టే వూరుకుంది. ఆమె నావంక చూసి నవ్వింది. నేను నవ్వి "ఇంత నిశ్శబ్దంలో వూరి బయట— ఒకళ్ళూ ఎలా వుంటున్నారు?" అన్నాను.

"ఇంత చీకట్లో మీరెలా ఒంటరిగా రాగలి గారు? మీకు లేదా భయం?"

ఆమె ఎదురు ప్రశ్నవేసింది.

"ఏమవుతాడు అతను నీకు?" ఒకే ప్రశ్న మూడు విధాలుగా అడిగాను. నాఆత్రం ఆమె వివాహితురాలో కాదో తెలుసుకోవాలని.

"కాదు. నాకేం కాడు బాబు. పొట్టమీద దెబ్బల్తో గాలికి తిరిగేవాళ్ళం ఒకచోట కలిసేం. ఆడు హార్మోని వాయిస్తాడు. నేను నాట్యం చేస్తాను. ఓరూపాయి డబ్బులొస్తాయి. వూరు వూరు తిరుగుతూ పొట్టపోషించుకుంటున్నాం. వాడికింత ఉడకేసిపెట్టి నేనింత తింటాను. మా బతుకేవుంది బాబు. పరువుప్రతిష్ఠ లేని బతుకు."

బయట జల్లు తగ్గిపోయింది.

వాడు ఇంతసేపటి నుంచి మామాటలు విన లేదల్లేఉంది. గురకపెడుతూ నిద్రపోతున్నాడు.

ఆవలిస్తూ లేచి "ఏదిబాబూ—సిగరెట్టొకటి పారెయ్యండి నామొహాన" అన్నాడు.

నేను సిగిరెట్ ఇచ్చాను. వాడు దాన్ని తీసుకుని జేబులో వేసుకుని మరో రెండు నిముషాలకు గుర్రుపెడుతూ గాఢనిద్రలో మునిగిపోయాడు.

"నేను వస్తాను" అన్నాను.

"మంచిది బాబు. నేను వెళ్ళబోతూ ఆమె ముఖం చూశాను. ఆమె తలదించుకుంది. నేను శిథిలాలయం దాటేవరకు ఆమె అక్కడే నిల్చుంది.

శిథిలశిలలకు చాలా దూరానికొచ్చాను. నాకే వింటో అయోమయంగా ఉంది. అర్ధరాత్రి నర సంచారం లేని ఆశిథిలాలవైపు ఎందుకెళ్ళాను? ఏమో. నాకే తెలీదు. వూరు వూరంతా నిద్రాదేవి ఒడిలోకి జారుకుంది. నేనొక్కడినే నిశిలో నడు స్తున్నాను.

"ఆమె నాకన్న ఆనందంగా ఎందుకుంది? ఆమెకి బాధలు లేవా?

"ఆమెను ప్రేమించనా?" ఈప్రశ్నకు అంతరాత్మ సూటిగా సమాధానం చెప్పలేదు. కాని అంతరాంతరాలలో, 'ఆస్త్రీ భార్య అయితే బాగుంటుందనే భావం అంతర్వాహినియై ప్రవ హించసాగింది.

"ఛ! అదేమిటి? ఆమె ఎవరు ? బిచ్చగత్తె లాంటిదాన్నెలా వివాహం చేసుకోను ? '

ఆత్మ దానికి సమాధానం చెప్పింది.

"ఆమె ఎవరయితే నీ కెందుకు? నీ వైపున ఎవరున్నారు నిన్ను వెలివేయడానికి?"

"లోకం !"

ఆత్మ పకపకా నవ్వింది.

"లోకమా ? లోకంలో ఎంతమంది వ్యక్తులు ఎన్ని చేయటం లేదు ? వితంతు వివాహాలు, పెళ్ళి మీద పెళ్ళి, వంటివి — నీ వింతకన్నా అన్యా యం ఎవరినీ చేయడం లేదు. ఆమె స్త్రీయే. ఆమెకూ హృదయముంది? ఆమెలోని ప్రేమాను రాగాలు అణగారి పోలేదు.

"నిజమే! ఆమె స్త్రీయేకానీ, బొగ్గులు, వజ్రాలు ఒకేజాతివి. అలా అని బొగ్గుల్ని తీసుకు వెళ్ళి నగల్లో పెట్టుకునేవాడెవడు ?

ఆత్మ తీవ్రంగా అంది ఆ మాటలు.

కానీ బొగ్గునుంచేకదా వజ్రం వచ్చింది ? సాన పట్టినకొద్దీ వజ్రానికి కాంతివస్తుంది ఆ వజ్రానికి నువ్వు సానపట్టే రాయివి కాకూడదూ?

"కానీ శాస్త్రాలూ ?"

"ఏం శాస్త్రం ?"

ఆత్మకు ఎదురు తిరగలేక పోయాను . ఆలోచిస్తున్నకొద్దీ రాణిమీద ప్రేమవాహిని పార్లిపోసాగింది.

అందమయిన రాణిముఖం చిరునవ్వుల వెల గులు వెదజల్లుతూ, నాకళ్ళముందు కనుపించింది.

"ఆమె నన్ను ప్రేమిస్తున్నదా ? ఆమె ప్రేమి స్నదో లేదో ? అడిగితే! కానీ ఎలా ? ఆమె యింత అదృష్టాన్ని పోగొట్టుకుంటుందా ? "

నాకేముంది ? చదువక్కటే తప్ప ? ధనమా లేదు !

ఉమ గుర్తుకు వచ్చింది. కానీ, హృదయం శిథిలమవుతుందని మనస్సు మరల్చుకున్నాను.

"ఆమె నన్ను ప్రేమించి సహకరిస్తే, జీవితం సుఖంతో నిండిపోతుంది."

"ఓ భగవంతుడా ! నా జీవిత పరిధిలోకి మరొక స్త్రీ రాబోతున్నది. ఆమెను నానుండి దూరం చేయకు. " అన్నాను మనస్సులో భగవం తుడికి నమస్కారం చేస్తూ.

ఆ రాత్రిలో మందమందంగా అడుగులు వేసుకుంటూ రూం చేరుకున్నాను.

• • •

సాయంకాలమయింది. ఆ కొండవెనుక కూర్చున్న భాస్కరుడు కుంచెతో బంగారు రంగును వేస్తూ పోతున్నాడు.

చల్లటిగాలి వీస్తుంది.

ఒకప్రక్క కొండ, ఒకప్రక్క లోయ ! ఆ లోయలో మందంగా దట్టంగా పెరిగినాయి చెట్లు.

మనోహరమయిన ప్రకృతి .

నేను ఆలోచిస్తూ నడుస్తున్నాను.

"బాబుగారూ !"

వెనక్కు తిరిగి చూచాను. రాణి —

"ఎక్కడనుంచీ రావటం ?"

"పక్కవూరికెళ్ళి వస్తున్నాం బాబూ!"

"వాడేడి ?"

ఆమె ఒక్కక్షణం సందేహించింది.

"ఆడు ఎక్కడికో పోయాడు."

ఆమె హార్మోనియం వాయిస్తూ నడుస్తున్నది.

ఆమె నడుస్తుంటే ఆమె కాలి గజ్జెలు. మెల్లగా చిన్నగా మ్రోగుతున్నాయి.

దాదాపు నిర్మానుష్యంగా ఉంది రోడ్డు.

ఈ ఏకాంతంలో నిట్టూర్పులను దుఃఖాన్ని ఎక్కడో దాచుకుని, నా హృదయాన్ని తెరుద్దా మనుకున్నాను.

"బాబు ! ఆ కొండమీది కెళ్దాం. " అంది దారిప్రక్కనున్న చిన్న కొండను చూపిస్తూ.

"ఎందుకు ?" అన్నాను ఏదో ఆలో చిస్తూ.

"రండిబాబూ ! ఎందుకో ఆ కొండమీద కూర్చుని పోవాలనిపిస్తుంది నాకు. "

నేను మాట్లాడకుండా రాణిననుసరించాను. రాణి రెండు మూడుసార్లు పడబోయి నన్ను పట్టుకుంది. నేను పడబోయి ఆమెను పట్టు కున్నాను.

"రాణి!"

"ఏం బాబూ !"

"నన్నిలా పడకుండా జీవితాంతమూ పట్టుకో గలవూ ?"

రాణి ఆశ్చర్యంతో 'ఏమిటిబాబూ' అంది.

"అవును రాణి. జీవితంలో అగాధాలను దాట లేక వాటిలోపడిపోయాను. నాకు చెయ్యి అందించే దానివి నీవొకత్తెవే కనపడ్డావు. నాతో సహక రించగలవా ?"

రాణి నిట్టూర్చింది.

"ఏం రాణి ?"

ఆశ, విశ్వాసం అంతర్లీనంగా ఆమూడక్ష రాలలో ఇమిడి ఉన్నయి.

"మీరన్నీ తెలిసే అంటున్నారా ?"


"ఆఁ!"

"నేను నిర్భాగ్యురాలిని బాబు. నన్నా మీరు—"

ఆమాటకి అడ్డువస్తూ "అవన్నీ నాకు తెలుసు." అన్నాను.

"ఒక వీధినాట్యం చేసేదాన్ని. దేనికీ సంకో చించకుండా మీరెలా ఈమాటలంటున్నారు బాబు ?"

"చదువుకున్నది. ధనవంతురాలు — ఉమ నాకేమీ మనసివ్వలేకపోయింది. కేవలం సహృ దయం ఉండాలికాని ఇవన్నీ అనవసరం."



# సమాజ . . . . .



''లోకమేమంటుందో ఆలోచించండి బాబు''

''ఏమంటుంది ? అన్నా ఎన్నాళ్ళంటుంది ?''

''కనీసం మీ అమ్మా వారూ—

''ఎవరూ అనరు రాణి. నాది పొగజారిపోయిన హృదయం! బీటలువారిపోయిన హృదయం! గతాన్ని తలుచుకుంటూ కూర్చున్నాను ఇన్నాళ్ళూ. కాని గతంలోని కన్నీటిని తలుచుకుంటే వచ్చేది కన్నీరేనని తెలుసుకున్నాను. అందుకే జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని—''

రాణి మాట్లాడలేదు.

నల్లని చీకట్లు ముసురుకుంటున్నాయి.

రాణి ఒక రాయిమీద కూర్చుంది. నేను క్రిందగా మరో రాయిమీద కూర్చున్నాను.

''మీరు జీవిత సమస్యలకి విలువ నిస్తున్నారు బాబు.''

''అవును. నా పరిస్థితిలో ఉంటే ఎవరైనా అలాగే విలువనిస్తారు.''

''కాని అలా విలువ నివ్వటం వలననే మీరు బాధపడుతున్నారు. మీకు తగినదాన్ని కాదు బాబు నేను.''

''నువ్వూ స్త్రీవే''

''కావచ్చు. అదొక్కటె నా విలువ. కాని తుమ్మచెక్కతో మంచిగంధం రాదు బాబు.''

నాకు నిన్న వచ్చిన ప్రశ్నే రాణి ఇవ్వాళ వేసింది. దానికి సమాధానం చెప్పలేను.

''నేను నిన్ను ప్రేమిస్తున్నాను రాణి''. అన్నాను.

రాణి ఔననలేదు, కాదనలేదు. ముఖం మరో వైపుకి త్రిప్పుకుంది.

రాణి చేతిని నాచేతుల్లోకి తీసుకుంటూ ''చెప్పు రాణి. నీకిష్టమేనా ?'' అన్నాను.

''నేనేం చెప్పలేను బాబు. నాకంతా అయోమయంగా ఉంది.''

నేను గూళ్ళకు తిరిగివస్తున్న శకుంతాలను చూస్తూ పూరుకున్నాను.

''నా బ్రతుకును గురించి—''

''నీ బ్రతుకులో లోపమేముంది రాణి ? నువ్వు ఒకరికి శరీరాన్ని అమ్మలేదు. విద్యతో మానవుడు సంపాదించుకుంటాడు. నువ్వూ అంతే. నీనాట్యవిద్యతో పొట్టగడుపుకుంటున్నావు. అందులో వంకపెట్టటానికి అవకాశం లేదు.'' నేనన్నీ ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చాను.''

''ఇలా వాదిస్తే నేనేం చెప్పగలను ?''

''ఉన్నమాటే చెప్పేను రాణి.''

రాణి మాట్లాడలేదు.

''ఏం రాణి ? ఏమంటావు ?''

రాణి మవునంగా నాపాదాలకు నమస్కరించి వెళ్ళబోయింది. నేను చేయిపట్టుకుని ఆపి ''ఏం రాణి ?'' అన్నాను.

ఆమె నాచూపులనుంచి, తన చూపులు తప్పిస్తూ ''మీరీపని ఎందుకు చేస్తానంటున్నారో నాకర్థం కావటంలేదు. మనం మొదట పడవలో కలుసుకున్నాం. తరువాత శిథిలాలయాల్లో. అంతే. మీరిలా అంటారని ఒక నాడు అనుకోలేదు నేను. నామీద మీకెందుకు బాబు అభిమానం ?''

ఇది అభిమానమా ? ప్రేమా ?

ఇందులో కొంత స్వార్థం ఉంది. నేను మాట్లాడకపోవటం చూసి రాణి అంది.

''శిథిలమవుతున్న దేవునిలో కూడా ఇంత

ఒక్క ఉంచుకో లేదు బాబు. సిగ్గులేక రాణి కోసే దిగాను. ఇలా అవుతుందని నన్ను వదిలేస్తుందని ఎంతో కూడా అనుకోలేదు."

నేను నవ్వి పూరుకున్నాను.

నిజంగా దేవుడు శిథిలమై పోతున్నాడా ?

"రండిబాబు. చీకటిపడుతోంది."

నేను నవ్వుతూ కొండ దిగాను.

ఆమరునాడు సంధ్యాసమయంలో శిథిలాలయం దగ్గరకే వెళ్ళాను.

ఆకాశం మనోహరంగా ఉంది.

రాణి సిగ్గుపడుతూ నాకు స్వాగతం పలికింది.

చుక్కలి ఆనందమయమై గంతులు వేస్తోంది.

"రాణి"

రాణి దగ్గరగా వచ్చి "ఏం బాబు ?" అంది.

"నీకో బహుమతి తెచ్చాను. ఏమిటో చెప్పు?"

"నాకేం తెలుస్తుంది ?"

జేబులోంచి గాజుల జత తీసి చేతులకు తొడుగుతూ "ఎల్లుండే మన ప్రయాణం రాణి" అన్నాను.

"ఎక్కడికి బాబు ?"

"మా వూరు."

"ఎందుకు బాబు ?"

"మనిద్దరం వివాహం చేసుకుందుము."

రాణి నవ్వి మరోవైపుకి త్రిప్పుకుంది.

వాడు సన్నగా ఈలవేసుకుంటూ దూరంగా పోయి పడుకున్నాడు.

రాణి ముఖం ముడుచుకుపోయింది.

"ఏం రాణి ?"

"మీ ఇష్టం బాబు"

"రైట్"

రాణి ముఖం జపాకుసుమాధరం అయింది.

వారం రోజులు కాలేజికి శలవు పెట్టాను.

నేను ప్రయాణానికి బట్టలు సర్దుకుంటు న్నాను. వాడు హార్మోనియం బుజానికి తగిలించు కుంటూ ద్వారం దగ్గర నిలబడ్డాడు

"ఏమిటి?"

"అది వచ్చిందా?"

"ఎవరా 'అది'?"

"అదేబాబు. నాభార్య."

"నీ భార్యా? ఎవరు?"

"రాణి"

"రాణి నీ భార్యా?"

"అదేటి అట్టా అడుగుతారు. నా పెళ్ళామే"

"రాణి నీ పెళ్ళాం" అన్నాను నమ్మలేక.

"అవును బాబు". అన్నాడు వినుగుతో.

"ఎన్నాళ్ళయింది పెళ్ళయి".

"నాలుగేళ్ళయింది."

"రాణి నాతో అబద్ధం చెప్పిందా?" నా తల తిరిగి పోయింది. ఒక సమస్యను పరిష్కరించా లనుకున్నాను. కాని పరిష్కరించలేక పోయాను. నాకంతా అయోమయంగా ఉంది. కళ్ళల్లో నీరు నిలిచింది.

వాంతో పాటు కోపం, అసూయా హృదయంలో నిప్పులా దాగిన తీయని కల్పనలు వేసిన దారి తరిమేసినయి.

ఎందుకు వంచించినట్లు?

"రాలేదా బాబు?"

"ఇక్కడెందుకుంటుంది?"

అన్నాను గుండె చిక్కబట్టుకుని.

"ఇలాటి పనులు దానికలవాటే—అందుకని వచ్చిందేమోనని—"

నా తల తిరిగి పోయింది. నవ్వే విధి వెక్కిరిస్తున్నది. నేను ప్రేమించింది జారిణిని. పతితను—

నాగుండె చెదిరిపోయింది. మానసిక శాంతి నానుంచి వెళ్ళిపోయింది.

"బా—బు—గా—రు?"

"ఎ....వ....రు?"

రాణి నవ్వుతూ నిలబడి నన్నుచూసి నిర్ఘాంత పోయింది.

"ఏదేమిటి, ఏడుస్తున్నారెందుకు?"

"ను........న్యా?"

"అలా ఉన్నారేం బాబు?"

మళ్ళీ మోసం తిరిగి చేయటానికి నాంది.

"బాబూ?"

"ను.....వ్వు. నువ్వు—"

"బాబు ఒక్క పది రూపాయలు ఇవ్వండి బాబు"

"ఎందుకు"?

"వాడికి కావాలట! ఇవ్వండి బాబు"

"నువ్వు, నాముందు నుంచి వెళ్ళు."

"బాబు" అంది ఆశ్చర్యంతో.

"నువ్విలా మోసం చేస్తావని అనుకోలేదు. వెళ్ళుముందు."

"మోసం చేశానా?"

"దగా చేశావు, వంచించావు. నిన్నుచూసి ప్రేమించాను. నీ బాహ్య స్వరూపానికి తగ్గట్లే నీ హృదయం ఉంటుందని ఆశించాను. నాది పొరపాటు. నాసర్వస్వం అర్పించటానికి సిద్ధ మయ్యానే నన్నెలా మోసం చేయగలిగావు? ఏం చేశావో ఇంకా తెలీలేదా? నీ హృదయాన్నడిగి చూడు తెలుస్తుంది?"

"నా కేమీ అర్థంకావటం లేదు బాబు".

"ఎలా అర్థమౌతుంది?"

"ఏం చేశాను బాబు?"

"అబద్ధాలు చెప్పావు"

"అబద్ధాలా?"

"వాడు నీ భర్త కాడూ?"

"కాడు బాబు".

"కాడూ?"

కోపాగ్ని నన్ను దహించి వేస్తున్నది.

"కాడు బాబు '

"ఇంకా మాట్లాడకు. నన్నింకా మోసం చేయకు. వెళ్ళు నాముందు నుంచి—

"వెళతాను బాబు. ఉన్నత స్థానానికి పోను కెళ్ళింది మీరే, అక్కడినుంచి పడదోస్తున్నది మీరే .

' నేను మాట్లాడలేక పోయాను.

రాణి నాపాదాలు పట్టుకుని "కాని ప్రమాణం చేస్తాను. వాడు నాభర్త మాత్రం కాడు? ఎవరో నాకు తెలీదు. చాలా రోజులుగా మావాళ్ళకు తెలుసు. మానాన్న చచ్చిపోగానే వాడు నన్నాదరించాడు. ఒక గూటిలో ఉన్నాం అంతే .

నాకళ్ళు అశ్రుజలపూరితాలైనాయి.

"బాబూ, ఒక్క పదిరూపాయలివ్వండి .

"లేవు. మళ్ళీ మోసపోవటానికి నేను మనిషిని. జంతువునికాదు.

రాణి ఏడుస్తూ నిల్చుంది.

"వెళ్ళవేం? అన్నాను కోపంతో.

"నన్ను చంపేస్తాడు బాబు 'అంది ఏడుస్తూ

"వెళ్ళిపో రాణి".

"ప—ది—రూ—పా—య—లు—"

"లేవు."

"బాబు".

"నువ్వుపతితవు. జారిణివి. వెళ్ళు.నాముందు నుంచి".

రాణి ఏడుస్తూ వెళ్ళిపోయింది. ఆమె కాలి గజ్జెలచప్పుడు అంతకంతకు దూరమై నా హృదయగాయాన్ని రేపింది.

"నేను అన్యాయం చేశానా? ఆమె అడిగింది ఒక్క పదిరూపాయలు ఇస్తే ఏం పోయింది? అనిపించింది.

ఎందుకివ్వాలి? ఆమె నన్ను మోసం చేసింది? ఇస్తే బాగుండేదనిపించింది.

ఆమెనుచంపేస్తాడా? ఎలా ఆమెను చంపేస్తే!

నామనస్సులో రెండు పరస్పర విరుద్ధ భావాలకు సంఘర్షణ జరిగింది.

రాణి రూపం నానుండు ఎదిరించి.

నా ఆలోచనకంతంలేక పోయింది. మెదడు వేడెక్కి పోయింది.

సాయంకాలమయింది. ఆత్మ మనస్సు ఏకమై రాణిని చూసిరమ్మన్నయి.

నిజానిజాలు తెలుసుకోకుండా రాణికి అవమానం చేశాను. నేను మూర్ఖుడ్ని. జేబులో పది రూపాయలు పెట్టుకుని బయలు దేరాను.

శిథిల శిలలను సమీపించాను. శిలలు నావంక జాలిగా చూస్తున్నాయి.

'రా—ణి , అన్నాను.

జవాబు లేదు. తలుపు తీశాను బరువెక్కుతున్న గుండెతో. నేను చూసిన దృశ్యం నన్ను భయంతో నింపి వేసింది. భయంతో కంపించి పోయాను. జాలి, వేసింది రాణిమీద. రక్తం వేగంగా ప్రవహించ సాగింది.

శిథిలమై క్షుద్రదేవత విగ్రహం ప్రక్కన నెత్తురుమడుగులో రాణి పడివుండి ఉంది ★